# "ప్రేమ-పగ"

—ఎస్. ఆర్. శేషుబాబు

ఎండ బాగా ప్రాకుతోంది. శ్యామ్ పాలేళ్ళను పిలిచి తలో పనిచెప్పి తానీరోజు పొలంవైపు రానని అన్నిపనులు జాగ్రత్తగా చూసుకోమని చెప్పి పంపించాడు.

రాధ అన్నిపనులు పూర్తిచేసుకొని, అన్నయ్య దగ్గఱకొచ్చి "పదన్నయ్యా, ఇక స్టేషన్ కెళ్దాం" అంటూ ప్రక్కన నిలబడింది ఇంతలో ఇంటిముందు ఒం ఎద్దుబండి ఆగింది అందులోంచి నాజూగ్గావున్న మనిషి ఆరడుగుల విగ్రహం, తెల్లనిబట్టలు కళ్ళకు నల్లని జోడు మొత్తానికి పట్నవాసం పిల్లోడనిపించుకుంటున్న రాజు దిగాడు.

"అదేంటిబావా ఒక్కడివే వచ్చావు అత్తయ్య రాలేదా" శ్యామ్ పలకరించాడు.

"అమ్మకు వేరేపను లుండటం వల్ల నే ఒక్కడినే వచ్చాను"

"సరేలే, లోపలికిపద మాట్లాడుకుందాం" అంటూ పెట్టెబేడా తీసుకొని తనుముందుగా ఇంట్లోకి నడిచాడు. వెనకనే రాజు అనుసరించాడు బావను చూడగనే సిగ్గుతో ముందుగానే ఇంట్లోకెళ్ళింది రాధ.

ఆ సాయంకాలం శ్యామ్ ప్రక్కవూరెళ్ళాడు. రాధ-రాజుయిద్దరూ కలిసి పొలానికి షికారెళ్ళారు. నీలి సముద్రంలో తేలిపోయే నావలా మబ్బు తునకలు ఆకాశంలో సాగిపోతున్నాయి.

రాధ అందాన్ని చూస్తూ ఏవో లోకాల్లో విహరిస్తున్నాడు రాజు. ఇంకా సరిగా పదిహేను వసంతాలైనా చూడనిరాధ యవ్వనపు రాసిలావుంది. చిలిపిగ నవ్వేకళ్ళు, ముద్దొచ్చే పెదవులు, ఆమె సహజ సౌందర్యానికి పెట్టని ఆభరణాలు మెల్లగా ఆమెచేతిని తన చేతిలోకి తీసుకున్నాడు. ఆమె మెత్తనివేళ్ళు తగిలేసరికి అతని నరాలన్ని ఒక్కసారి జివ్వుమన్నాయి.

"రాధా ఏంమాట్లాడవేం" తడబడుతూ అన్నాడు.

"పెద్ద నువ్వుమాత్రం మాట్లాడుతున్నావేంటి" గలగల నవ్వుల విరజాజులు విరజిమ్మింది.

"హమ్మయ్య...ఫరవాలేవన్న మాట" అన్నాడు. ఆ తర్వాత ఏంమాట్లాడాలో తోచక.

రాధ అతనికి మరికొంచెం దగ్గరకి జరిగి కూర్చుంది గడ్డిపరక నోట్లో పెట్టుకొని కొరుకుతుంది. అలా ఆమెను చూస్తున్న రాజు

"రాధా" కలవరించినట్లు పిలిచాడు.

"ఊఁ" గొంతులో ఏదో అడ్డపడ్డట్లుగా మత్తుగా ఏంటిబావా" అంది

"ఏంలేదు"

"భలేవాడివేలేబావా" అంటూ లేచింది. చీకటి పడుతుండటంవల్ల పిట్టలుగూళ్ళకు చేరుకుంటున్నాయి యిద్దరూగట్టు మీద నడుస్తున్నారు. ఏదో మాట్లాడాలని, కానీ ఏం మాట్లాడాలో తెలియని పరిస్థితిలో వున్నారిద్దరు

'అయితే బావా! ఈ సంవత్సరంతో నీచదువు పూర్తవుతుందా"

ఇప్పుడవన్నీ నీ కెందుకు గానీ, ఈ రాత్రి నా గదిలోకి రావాలి,

ఎందుకు? రాధ ప్రశ్నలో తృష్ణ ఆశ్చర్యం గోచరించాయి. అసలే పెద్దకళ్ళేమో ఇంకా పెద్దవై పోయాయి. సిగ్గుతో తలవంచుకొని నడుస్తోంది.

రాజు ఆమెలోని తృష్ణను చూశాడు. సంతోషాన్నీ, సిగ్గునూ గమనించాడు. అది రహదారని మరచి ఒక్కసారిగా కౌగలించుకొని పెదవులపై ముద్దుపెట్టుకుంటూ అదుముకున్నాడు.

ఆశ్చర్యంతో చూస్తూ ఎంత ధైర్యం అనుకుంది. ఇద్దరూ మౌనంగా నడక సాగించారు. ఇంటికొచ్చేసరికి వాకిట్లో రంగన్న కనిపించాడు.

ఏం రంగన్నా యిలా వచ్చావ్ రా ప్రశ్నించింది,

[ తరువాయి 15వ పుటలో ]

[8వ పుట నుండి]

ఏంలేదండమ్మగారు, మన అన్నయ్యగారు ప్రక్కవూరెల్లారు ఈనాటి రాత్రికి గాని రారన్నారు. అందుకని తమర్ని వెంటబెట్టుకు పోదని చెప్పమన్నారండి

రాధకు నిజంగా భయంవేసింది. యిప్పుడు అన్నయ్యకూడ లేకుండ ఒంటరిగా అందులోనూ బావముందు ఎలా వుండాలో ఆమెకు తోచలేదు

అయితే రంగన్నా నీవు ఇంటికెళ్ళి ఇంట్లోచెప్పివచ్చి యిక్కడే పడుకో అని లోపలి కెళ్ళింది రాధ.

సరేనండమ్మగారు అయితేనే వస్తాను అంటూ పైపంచ దులుపుకుంటూ బయటకెళ్ళాడు రంగన్న.

పొయ్యి ముట్టించి నీళ్ళు పడేసింది. చేటలో బియ్యం పోసుకొని మట్టిబెడలు ఏరుకుంటూ కూర్చుంది పదినిమిషాల్లో నీళ్ళు కాగాయి. నీళ్ళు బకెట్‌లోకి తోడి దొడ్లో పెట్టి

బావా నీళ్ళుతోడాను వచ్చి స్నానం చెయ్ అంటూ తిరిగి పొయ్యి గదిలో కెళ్ళింది అప్పటివరకూ తను పట్నం నుండి తెచ్చుకున్న ఇంగ్లీషునవల చదువుకుంటున్న రాజు రాధపిలుపుతో పుస్తకాన్ని అలానే మంచంమీదుంచి స్నానానికి వెళ్ళాడు

అరగంటలో వంట పూర్తిచేసింది. బావకిష్టమని అరటికాయ వేపుడుచేసింది దగ్గరకూర్చొనివడ్డన్న కొద్దీ వేస్తూ బావామరదళ్ళ సరసాలతో యిద్దరూ భోజనం ముగించారు. యింతలో రంగన్న కూడ వచ్చాడు.

రంగన్నా యిదిగో ఈ చాప తీసుకొని వడ్లకొట్టాం ముందుపడుకో అంటూ ఇంట్లో మూలనున్న చాపతెచ్చిఇచ్చింది.

రాజు సిగరెట్ ముట్టించుకొని యింటిముందు అరుగుమీద కూర్చొని రంగన్నతో ఏవో మంతనాలు మొదలు పెట్టాడు.

ఇద్దరికి మధ్యగదిలో రెండు మంచాలువేసి, పరుపులువేసింది బాగా అలిసిపోయి వుండటంవల్ల తను ముందుగానే నడుంవాల్చింది రాజు చాలాసేపు రంగన్నతో మాట్లాడి సరే రంగన్నా నిదురొస్తుంది నేను కూడ పడుకుంటా. రాధ పడుకుందనుకుంటాను, అలికిడి లేదు. అనిచెప్పి తలుపువేసి మంచంమీద పడుకున్నాడు ప్రక్కనున్న మంచం మీద రాధ హాయిగ నిదురపోతుంది ఆమె ఉచ్ఛ్వాస నిశ్వాసలకు యవ్వనంలోవున్న ఆమె అవయవాలు ఎగిరిపడుతున్నట్లుంది అందమైన ఆమె ముఖం నిద్రలో ఇంకా అందంగావుంది అతనిలో తాత్కాలిక వాంఛలు రేగాయి. ఆలోచనాశక్తి నశించింది. మెల్లగాలేచి అడుగులో అడుగు వేసుకుంటూ, రాధ మంచం ముందుకు వచ్చాడు. గుండె దడదడలాడుతుంది, అమాంతం రాధ నాక్రమించాడు. ఈ వింతప్రవర్తనకి రాధ భయపడింది. వద్దని బ్రతిమిలాడింది పెనుగులాడింది, కామోద్రేకుడైన రాజు చేతిలో. కసాయి చేతిలో మేకపిల్లలా గిలగిలలాడిపోయింది. కోరిక తీర్చుకున్న మగమహారాజు తృప్తిగాలేచి తనకు వేటాయించిన మంచంమీద బుద్ధిగా పడుకున్నాడు.

సిగ్గుతో, అవమానంతో, అసహ్యంతో ఆమె మనసు కుంచించుకుపోయింది ఛీ...చదువు, సంస్కారం ఇంతవరకు వచ్చాయన్నమాట. అనుకుంది. ఆలోచనల పరంపరలతో తల వేడెక్కింది. మనసులో ఇదివరకున్న గౌరవం కాస్త రాధ హృదయాన్నుండి తొలగిపోయింది.

ఆరోజు రాధ చాలా ఆలస్యంగా లేచింది, ఒళ్ళంతా నొప్పులుగా వుంది. రాత్రి జరిగిన సంఘటన తలంపురాగానే ఆమె మనసు పరిపరి విధాలు పోయింది ఆమె చూపులు ప్రక్కన హాయిగ మంచంమీద నిద్రపోతున్న రాజు మీద పడ్డాయి, నిద్రలోని ఆ అమాయక ముఖంలో యింతటి రాక్షస భావాలెందుకున్నాయో అనుకుంది. ఎలాగైన వచ్చే మాఘమాసంలో పెళ్ళిచేసుకుంటాంగ దాన్న సంతృప్తి చివరికామెకు మిగిలింది ఆ సంతోషంతో లేచి త్వరత్వరగా పనులన్నీ పూర్తి చేసుకుంది.

తెల్లవారేసరికల్లా ప్రక్కవూరెళ్ళిన శ్యామ్ తిరిగివచ్చాడు రేడియోలో వార్తలనంతరం బద్ధకంగ వొళ్ళు విరచుకుంటూ మంచంమీదనుండి లేచి ప్రక్కనున్న సూట్‌కేస్ తెరచి టూత్ బ్రష్ నోట్లో పెట్టుకొని, వరండాలో కొచ్చాడు రాజు అప్పటికే శ్యామ్ స్నానం ముగించి, వరండాలో పడక కుర్చీ వేసుకొని చెల్లెలు ఇచ్చిన కాఫీ త్రాగుతూ అప్పుడే వచ్చిన పేపరు చూస్తున్నాడు రాధ వంటింట్లోనుంచి బయటకొచ్చి వరండాలో నిల్చున్న బావకు ముఖం కడుక్కోటానికి బయట కుర్చీ వేసింది, శ్యామ్ పలకరింపుగా రాజును చూసి నవ్వాడు

[తరువాయి 22వ పుట]

జాతి జాగృతికి
జీవన సాఫల్యానికి
ఉజ్జీవన
(మానవాభ్యుదయ పరమైన)
మాసపత్రిక
చదవండి, చదివించండి
సంవత్సరచందా : రు 10 లు
విడిపత్రిక ఒక రూపాయి
వివరములకు :
ఉజ్జీవన, 79 మొహిదీపట్నం
హైదరాబాదు-28

[15వ పుట నుండి]

"ఏం బావగారూ అప్పుడే కాఫీలు కూడ త్రాగడం ముగించారన్నమాట" అంటూ కుర్చీలో కూర్చున్నాడు. వరండాలో వున్న శ్యామ్ పెద్దగా "మరేమనుకున్నారు. మా చెల్లాయి తెల్లవారకముందే లేస్తుంది" ఇదంతా రాధ ఘనతేనన్నట్లుగా వుందాయన కంఠం.

ఐదు నిముషాల్లో ముఖం కడగటం పూర్తిచేసిన రాజు వరండాలోకొచ్చి శ్యామ్ ప్రక్కగా సోఫాలో కూర్చున్నాడు "ఇదిగో పేపరు చూడండి" పేపరు ఇస్తూ "అమ్మాయ్ రాధా, బావకు కాఫీ పట్రామ్మా" అని కేకేశాడు.

"ఇదిగో తెస్తున్నానన్నయ్యా" అంటూనే కాఫీతో ప్రవేశించి" సేవించండి మహానుభావా" అన్నట్లు చూసింది.

"బావగారూ, ఇవ్వాళ సాయంకాలం బండికి నేవెళ్తాను." కాఫీ కప్పు క్రింద పెడుతు అన్నాడు.

"అప్పుడే ఏం తొందర, సెలవులే గద, ఇంక రెండు రోజులుండి పోకూడదూ".

''లేదులెండి, నాకు చాలా పనులున్నాయ్, ఏదో ఒకసారి చూసిపోదామని వచ్చాను" రాజు తేల్చి చెప్పాడు.

''సరేలే బావగారూ, ఈసారి అత్తయ్యనుకూడ వెంటబెట్టుకురండి" శ్యామ్ కొంచెం బాధపడుతూ అన్నాడు

''చూడండి బావగారూ, మీరు భోజనంచేసి అలా పొలం వైపు రండి మాటాడుకుందాం. రాధా మరి నే వెళ్తానమ్మా రంగన్నతో నాకు భోజనం పంపించు'' అంటూ శ్యామ్ వెళ్ళాడు. రాధ వంటింట్లోకెళ్ళింది, రాజు సోఫాలో కూర్చుని పేపరు చూస్తున్నాడు

ఆరోజు సాయంకాలం అనుకున్నట్లుగానే రాజు వెళ్ళాడు. రాధ మనసు కలవరపడసాగింది. తప్పనేది తెలిసి చేసినా, తెలియకచేసినా తప్పు తప్పే. తన ప్రమేయం లేకుండానే ఈ తప్పు జరిగిపోయింది.

కాలచక్రంలో మరో రెండు మాసాలు మామూలుగానే ముందుకు సాగాయి రాధ పరిస్థితిలో పెద్దమార్పే వచ్చింది; ఇదివరకటిలా ఉత్సాహంగా వుండటంలేదు ఇది శ్యామ్ గమనించక పోలేదు.

ఒకరోజు శ్యామ్ పొలం వెళ్ళిన తరువాతవాంతిచేసుకుంది రాధ. ఈసారి రాధ నిజంగానే పడ్డింది. కానీ లాభం ఏమిటి? తనలో తను తెలియకచేసిన పాపఫలింగా మరో జీవి ప్రాణం పోసుకుంటున్నది" భగవాన్ ఏమిటి విపరీతం ఎందుకునాకీ శిక్ష అంటు విలపించింది. పొలం వెళ్ళివచ్చిన శ్యామ్ దిగాలుగ వున్న చెల్లెల్ని చూసి కంగారుచెందాడు

''ఏమిటమ్మా, అలా వున్నావ్, వంట్లో నలతగ వుందా, వుండు మన డాక్టర్ గార్ని తీసుకొస్తాను,'' అంటూ బయటకెళ్ళాడు. వద్దని, ఇది జబ్బు కాదని, తన పాపఫలితమని చెప్పలేక పోయింది ఫలితంగా డాక్టర్ రావటం, విషయం నిర్ధారణ చేయటం, తృటి కాలంలో జరిగిపోయాయ్, ''నిజంగ నాచెల్లి, నా ప్రాణం కన్నా మిన్నగ చూసుకుంటున్న రాధ ఇంత పాపం చేసిందా'', నమ్మలేకపోయాడు.

''నిజం చెప్పమ్మా యిదంతా నిజమా, నిజంకాదని చెప్పమ్మా'' అంటూ చెల్లిని హృదయాని కత్తుకున్నాడు.

''అన్నయ్యా, ఈ నిజాన్ని కాదని ఎలా చెప్పగలనన్నయ్యా, కానీ యిది నాతప్పు కాదన్నయ్యా, ఆరోజు నీవు బావను నన్ను వదలి ప్రక్కవూరెళ్లావు. జ్ఞాపకముందా, ఆరాత్రి బావ పశు ప్రవృత్తికి బలయ్యాను''. అంటూ భోరున పడ్డింది రాధ, శ్యామ్ హృదయం ద్రవించిపోయింది.

''నాకు తెలుసమ్మా, ఇది నీతప్పు కాదని, నా చెల్లి అంతటి నీచపుపనికి పూనుకోదని, కానీ బావ యింత మూర్ఖుడనుకోలేదు. ఇప్పటికైనామించిపోయిందేముంది. పెళ్ళి విషయం చెప్పి మాఘమాసానికి ముహూర్తం కుదిర్చి వస్తా'' అని చెల్లని ఓదార్చి వెళ్ళాడు.

ఈ సంఘటన జరిగిన వారంరోజుల తరువాత ఒక్కరోజు శ్యామ్ దిగాలుగా వుండటం గమనించి, ఏమిటన్నయ్యా అలా వున్నావ్, బావ వాళ్ళదగ్గఱ నుండేదైనా వుత్తరం వచ్చిందా'' శంకిస్తూ అడిగింది.

''అవునమ్మా, అత్తయ్య వుత్తరం వ్రాసింది. బావకు వచ్చేనెల్లో పెళ్ళట. ఎవరో జమీందారు రాఘవరావుగారి సంబంధమట. నిన్ను చేసుకోలేదని బాధపడవద్దని వ్రాసింది'' విరక్తిగా మాట్లాడాడు. ఆ మాటల్లో చెల్లిమీద జాలి, దయ, ప్రేమ నిండుకున్నాయి

[సశేషం]